# ధాన్యం కొనుగోలు చేయాలి

**కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



కోరుట్ల : రైతుల సమస్యలను వింటున్న కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

మెట్‌పల్లి రూరల్, ఏప్రిల్ 21 : గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోళ్లు చేపట్టాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల ఆదేశించారు. సోమవారం మండలంలోని సత్తక్కపల్లి, మేడిపల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు దళారులను ఆశ్రయించకుండా కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించుకొని మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు తలెత్తినా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే పరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి ఏఎంసీ చైర్మన్ కూన గోవర్ధన్, మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, ఆరెళ్ల రాజాగౌడ్, ఏపీఎం విమోచన, సీసీలు పాల్గొన్నారు.

**మామిడి రైతులను ఆదుకోవాలి**

కోరుట్ల, ఏప్రిల్ 21: అకాల వర్షాలు, ఈదురు గాలులతో తీవ్రంగా పంట నష్టపోయిన మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల అన్నారు. పట్టణంలోని ముదిరాజ్ సంఘం భవనంలో పంట నష్టపోయిన మామిడి రైతులతో ఆయన మాట్లాడారు. ఇటీవల కురిసిన అకాల వర్షానికి మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ప్రభుత్వ వ్యవసాయ శాఖ సెక్రటరీ రఘునందన్ దృష్టికి సమస్యను తీసుకెళ్లినట్లు తెలిపారు. పంట దెబ్బతిన్న రైతులకు ఎకరాకు రూ. 25 వేల నష్టపరిహారం అందించాలన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, మైనార్టీ అధ్యక్షులు పహీం, నాయకులు నగేశ్, శ్రీనివాస్, శేఖర్ సురేందర్, నవీన్, మామిడి రైతులు పాల్గొన్నారు.

**ఆత్మీయ సత్కారం**

మారుతీనగర్, ఏప్రిల్ 21 : మెట్‌పల్లి పట్టణంలోని ఏకలవ్యనగర్‌కు చెందినలోకిని ధనుశ్ ఇటీవల కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన అగ్నివీర్ పరీక్షలో సైనికుడిగా ఆర్మీ ఉద్యోగం పొందాడు. కాగా, సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల ఆయనను శాలువాతో సన్మానించి, అభినందించారు. యువత చెడు మార్గాలు పట్టకుండా చదువుతో పాటు క్రీడల్లో ముందుండాలని దేశసేవతో పాటు కెరియర్ అగ్నివీర్‌లో చేరాలన్నారు. ఫిట్నెస్ ట్రైనర్ ఆల్‌రౌండర్ గంగాధర్ తదితరులు ఉన్నారు.



నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ

## బాధిత కుటుంబసభ్యులకు చల్మెడ పరామర్శ

మేడిపల్లి, ఏప్రిల్ 21 : మేడిపల్లి మండల కేంద్రానికి చెందిన ఆర్మూరి నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు సోమవారం మృతుడి కుమారుడు, బీఆర్ఎస్ కార్యకర్త ఆర్మూరి హరీశ్‌ను పరామర్శించారు. భీమారం మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియార్ నాయకుడు గాజుల శ్రీనివాస్ ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు క్యాతం సత్తిరెడ్డి, మాజీ ఎంపీటీసీ మకిలి దాస్, నాయకులు కృష్ణ, అజీత్‌రావు, ఆదిరెడ్డి, రాజేంధర్, సురేశ్, లక్ష్మణ్, మహిపాల్, మల్లారెడ్డి, వెంకటేశ్, రాకేశ్, దీపక్, శివ, నరేశ్, వంశీ, మల్లేశ్ పాల్గొన్నారు.



సభ కోసం ఆర్థిక సాయం చేస్తున్న ఆటో కార్మికుల సంఘం నాయకులు

## 'స్వచ్ఛందంగా వస్తం'

మల్లాపూర్, ఏప్రిల్ 21 : బీఆర్ఎస్ రజతోత్సవ సభకు తాము స్వచ్ఛందంగా వస్తామని మల్లాపూర్‌లోని ఆటో కార్మికుల సంఘం నాయకులు స్పష్టం చేశారు. సోమవారం బీఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంలో సభ ఆహ్వాన పత్రికలను అందజేయగా ఈ విధంగా స్పందించారు. సభ కోసం ₹2 వేల నగదును విరాళంగా అందజేశారు. ఇక్కడ మాజీ జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు బండి లింగస్వామిగౌడ్, ఆటో కార్మిక సంఘం మండలాధ్యక్షుడు శివరాత్రి నర్సయ్య, నాయకులు ముద్దం శరత్‌గౌడ్, పెద్దిరెడ్డి లక్ష్మణ్, నల్ల రాజేశ్వర్,కొంపల్లి రాజు, భూక్య గోవింద్‌నాయక్, డబ్బ రమేష్‌రెడ్డి, నల్ల లక్పతి, తోట్ల భూమన్న, బొక్కల నాగరాజ్, చందు, నరేశ్, మల్లేశ్, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి : కలెక్టర్

మెట్‌పల్లి రూరల్, ఏప్రిల్ 21: రైతులు కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యాన్ని నిర్దేశిత ప్రమాణాలను పాటిస్తూ కొనుగోళ్లను వేగవంతం చేయాలని కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశించారు. సోమవారం మండలంలోని మెట్లచిట్టాపూర్‌లోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. అలాగే డీఆర్డీవో రఘువరన్ మేడిపల్లి, సత్తక్కపల్లి గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. కొనుగోళ్లు సజావుగా చేపట్టాలని సూచించారు. మెట్‌పల్లి ఆర్డీవో శ్రీనివాస్, ఐకేపీ ఏపీఎం విమోచన, ఏవో దీపిక తదితరులున్నారు.

## సమస్యల పరిష్కారానికే 'భూ భారతి'

మెట్‌పల్లి రూరల్, ఏప్రిల్ 21: భూ సంబంధిత సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం 'భూ భారతి'ని తీసుకొచ్చిందని కలెక్టర్ సత్యప్రసాద్ తెలిపారు. మండలంలోని వెల్లుల్ల శివారులోని విధిత్‌రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో సోమవారం 'భూ భారతి'పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ధరణి స్థానంలో భూ భారతి తీసుకొచ్చిందని, ఇది రైతులకు మేలు చేస్తుందని తెలిపారు. మెట్‌పల్లి ఏఎంపీ చైర్మన్ కూన గోవర్ధన్, ఆర్డీఓ శ్రీనివాస్, తాశీల్దార్ శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

## కోతలు లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి

పెగడపల్లి, ఏప్రిల్ 21 : తూకంలో కోతలు లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని జిల్లా సహకార అధికారి మనోజ్‌కుమార్ స్పష్టం చేశారు. సోమవారం పెగడపల్లి మండలం సుద్దపల్లిలో పెగడపల్లి సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములుగౌడ్‌తో కలిసి డీసీవో ప్రారంభించారు. నందగిరి విండో చైర్మన్ కర్ర భాస్కర్‌రెడ్డి, సీఈవో తడ్కమడ్ల గోపాల్‌రెడ్డి, మార్కెట్, విండో డైరెక్టర్లు, నాయకులు స్వామి, మల్లారెడ్డి, తిరుపతి, మురళి, నర్సమ్మ, రైతులు తదితరులు ఉన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

ధర్మపురి, ఏప్రిల్ 21 : కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని ధర్మపురి సహకార సంఘం అధ్యక్షుడు డా.ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, తహసీల్దార్ కృష్ణచైతన్య రైతులకు సూచించారు. సోమవారం ధర్మపురి మండలంలోని కమలాపూర్, నాగారం గ్రామాల్లో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. సహకార సంఘం డైరెక్టర్లు ఎల్లాగౌడ్, రవి, ఏఎంసీ డైరెక్టర్లు రఫియొద్దీన్ తదితరులున్నారు..

## సద్వినియోగం చేసుకోవాలి

మేడిపల్లి, ఏప్రిల్ 21 : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్‌కుమార్ అన్నారు. భీమారం మండల కేంద్రంతోపాటు వెంకట్రావుపేట, కమ్మరిపేట, మేడిపల్లి మం డలం కట్లకుంట, పోరుమల్ల గ్రామాలలో సోమవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్‌కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి, ఏపిఎం గట్ల అశోక్, నాయకులు నాగరాజు, ఆనంద్‌కుమార్, లక్ష్మణ్, తిరుపతి పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

మల్లాపూర్, ఏప్రిల్ 21: మల్లాపూర్ పీఏసీఎస్ ఆధ్వర్యంలో పాతదాంరాజ్‌పల్లి, కొత్తదాంరాజ్‌పల్లి, ముత్యంపేట పీఏసీఎస్ ఆధ్వర్యంలో రాఘవపేట గ్రామంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం మార్కెట్‌కమిటీ చైర్‌పర్సన్ అంతడ్పుల పుష్పలత ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో సింగిల్‌విండో చైర్మన్లు వేంపేట నర్సారెడ్డి, తక్కళ్ల నరేశ్‌రెడ్డి, సహకార శాఖ డివిజన్ అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పరిమితికి మించి వైద్యం చేస్తే చర్యలు

మెట్‌పల్లి రూరల్, ఏప్రిల్ 21: ఆర్‌ఎంపీలు రోగులకు పరిమితికి మించి వైద్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వైద్యాధికారి ఎల్లాల అంజిత్‌రెడ్డి హెచ్చరించారు. సోమవారం మండలంలోని ఆర్‌ఎంపీలకు మెట్‌పల్లి ఎస్సారెస్పీ ఫంక్షన్‌హాలులో వారి విధులు, పరిధులకు సంబంధించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆర్‌ఎంపీలు రోగులకు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని సూచించారు.

## పంట నష్టపరిహారం చెల్లించాలి

మెట్‌పల్లి రూరల్, ఏప్రిల్ 21: ఇటీవల మెట్‌పల్లి మండలంలో కురిసిన అకాల వర్షానికి పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని మండల రైతు ఐక్యవేదిక నాయకులు కోరారు. ఈ మేరకు కలెక్టర్ సత్యప్రసాద్‌కు సోమవారం వారు వినతిపత్రం అందజేశారు. మండల రైతు ఐక్యవేదిక నాయకులు మారు మురళీధర్‌రెడ్డి, క్యాతం సంజీవ్, పూదరి గంగారాం తదితరులున్నారు.


నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

నేను **చౌడారపు జమున రాణి** W/o. **సుదర్శన్** (పాత పేరు), H.No. 1-99/2/1, హస్నాబాద్, జగిత్యాల మండలం, జగిత్యాల జిల్లా. నాపేరు **అక్కినపెల్లి కళ్యాణి** W/o. **సుదర్శన్** (కొత్తపేరు)గా మారినది.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571

9182 777 189


# రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

**మాజీ ఎమ్మెల్యే రవిశంకర్**



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రవిశంకర్

కొడిమ్యాల, ఏప్రిల్ 21 : హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27న నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పిలుపునిచ్చారు. మండలంలోని హిమ్మత్‌రావుపేట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో రజతోత్సవ సభ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, మోసపూరిత హామీలను ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కినట్లు చెప్పారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం తప్పదన్నారు. రజతోత్సవ సభకు బయ లుదేరే ముందు గ్రామాల్లో గులాబీ జెండాలు ఆవిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పీ వెంకటేశంగౌడ్, మాజీ సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు కృష్ణారావు, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలున్నారు.

**నిరవదిక సమ్మెకు మద్దతు తెలిపిన మాజీ ఎమ్మెల్యే**

మండలంలోని నాచుపల్లి జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో కాంట్రాక్ట్ అధ్యాపకులు తమను రెగ్యులరైజ్ చేయాలని మూడు రోజులుగా చేస్తున్న నిరవదిక సమ్మెకు సోమవారం చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పాల్గొని సంఘిభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జేఎల్, పీఎల్, డీఎల్ తదితర పోస్టులను యూనిర్సిటీ అధ్యాపకుల పోస్టులను క్రమబద్ధీకరించే చర్యలు చేపట్టినట్లు చెప్పారు. కాంట్రాక్ట్ అధ్యాపకులకు అన్యాయం చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదన్నారు. బీఆర్ఎస్ నాయకులు పునుగోటి కృష్ణారావు, వివిధ విభాగాల కాంట్రాక్ట్ అధ్యాపకులు తదితరులున్నారు.

# సభకు తరలిరండి



సారంగాపూర్ : మాట్లాడుతున్న మాజీ జడ్పీటీసీ రమణ

సారంగాపూర్, ఏప్రిల్ 21: బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మాజీ జడ్పీటీసీ కొల్ముల రమణ సూచించారు. సోమవారం బీర్‌పూర్ మండలంలోని చర్లపల్లి, కండ్లపల్లి, కమ్మునూర్ గ్రామాల్లో పర్యటించారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభపై నాయకులు, కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షులు సుమన్ గౌడ్, మాజీ ప్రజాప్రతినిధులు తాటి గంగాధర్, ఊరడి కొమురెల్లి, హరి నాయక్, తాటి రామన్న, రాజేశ్, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ రజతోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరణ**

రాయికల్, ఏప్రిల్ 21 : మండలంలోని మూటపెల్లి గ్రామంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రజతోత్సవ సభ పోస్టర్‌ను ఆదివారం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు బర్కం మల్లేశ్ యాదవ్, పట్టణ, మండల కోఆర్డినేటర్ తురుగ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ నెల 27న వరంగల్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆధ్వర్యంలో జరిగే రజతోత్సవ సభకు భారీ సంఖ్యలో కార్యకర్తలు విచ్చేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సమన్వయ సమితి అధ్యక్షుడు అలుపట్ల లక్ష్మణ్, ఉపాధ్యక్షులు పూదరి వేణు, అరుగుల దామోదర్, ప్రధాన కార్యదర్శి సంద అంజయ్య, యువజన విభాగం అధ్యక్షులు గుమ్ముల నాగరాజు, ఉపాధ్యక్షులు బెక్కం రాకేశ్, సురకంటి రాజేశ్వర్ రెడ్డి, తోగరి లక్ష్మీనర్సయ్య, సీనియర్ నాయకులు ప్రశాంత్ రావు, బుచ్చన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవగాహన

జగిత్యాల, ఏప్రిల్ 21 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో టాస్క్ ఆధ్వర్యంలో తృతీయ సంవత్సర విద్యార్థులకు నాంది మహేంద్ర ప్రైడ్ క్లాస్‌రూమ్ ట్రైనింగ్‌ను ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ జీ చంద్రయ్య ప్రారంభించారు. 6 రోజుల పాటు జరిగే ఈ ట్రైనింగ్‌లో విద్యార్థులకు సాఫ్ట్ స్కిల్స్, లైవ్‌స్కిల్స్ ఇంటర్వ్యూ స్కిల్స్, ప్రజెంటేషన్ స్కిల్స్, ఉద్యోగ అవకాశాలను వేతుక్కునే వివిధ పద్ధతులు విద్యార్థులకు నేర్పిస్తామని, టాస్క్ ట్రైనర్ అమూల్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ట్రైనింగ్‌కు సమన్వయకర్తలుగా టీఎస్‌కేసీ కోఆర్డినేటర్ నీరజ, ఎం తిరుపతి వ్యవహరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో రహీం, వరప్రసాద్, శ్రీలత, రామచంద్రం, జమున పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల పరిశీలన

కోరుట్ల రూరల్, ఏప్రిల్ 21 : మండలంలోని చిన్నమెట్‌పల్లి గ్రామశివారులో చేపడుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీవో వొదెల రామకృష్ణ సోమవారం పరిశీలించారు. ఈ మేరకు ఉపాధి హామీ పనులను కొలత ప్రకారం చేయాలని ప్రతి కూలీకి రూ. 307 వచ్చేలా పనులను చేయాలని, పని ప్రదేశంలో తాగునీరు, మెడికల్ కిట్లను అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులు వినియోగించుకోవాలి

కోరుట్ల, ఏప్రిల్ 21: పట్టణంలోని తాళ్ల చెరువులో పూడికతీత పనులు జరుగున్నాయని, నల్లమట్టి కావాల్సిన రైతులు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు. నల్లమట్టి పొలాలకు ఎరువుగా ఉపయోపడుతుందని మట్టి కావాల్సిన రైతులు మున్సిపల్ ఇంజనీరింగ్ సెక్షన్‌లో సంప్రదించాలన్నారు. క్యూబిక్ మీటర్ మట్టికి రూ. 162.56 డీడీ తీసి కార్యాలయంలో అందించాలని ఆయన సూచించారు.

## పశువులకు గాలికుంటు టీకాలు

కోరుట్ల రూరల్, ఏప్రిల్ 21 : మండలంలోని చిన్నమెట్‌పల్లి గ్రామంలో పశువులకు గాలికుంటు నివారణ టీకాలను పశువైద్య సిబ్బంది సోమవారం వేశారు. ఈ మేరకు గ్రామంలో 212 పశువులకు టీకాలు వేసి, వేసవిలో పలు జాగ్రత్తలను తీసుకోవాలని పశుపోషకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, పశుపోషకులు తదితరులు ఉన్నారు.

## ప్రవేశ పరీక్ష హాల్ టికెట్లు విడుదల

జగిత్యాల రూరల్, ఏప్రిల్ 21: 2025-26 విద్యాసంవత్సరం తెలంగాణ మోడల్ స్కూల్ కండ్లపల్లిలో ప్రవేశం కోసం దరఖాస్తులు చేసుకున్న వారు ప్రవేశ పరీక్ష హాల్ టికెట్స్ డౌన్‌లోడ్ చేసుకొని ఈ నెల 27న నిర్వహించే ప్రవేశ పరీక్షకు హాజరు కావాలని పాఠశాల ప్రిన్సిపాల్ సరితా దేవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 27న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు 6వ తరగతి విద్యార్థులకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు 7, 8, 9, 10వ తరగతి విద్యార్థులకు ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో హాల్ టికెట్స్ టౌన్‌లోడ్ చేసుకోవాలని పేర్కొన్నారు.

## రాజ్యంగ పరిరక్షణ మనందరి బాధ్యత

సారంగాపూర్, ఏప్రిల్ 21: రాజ్యంగ పరిరక్షణ మన అందరి బాధ్యతని మాజీ మంత్రి జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. బీర్‌పూర్ మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో 'జై బాపు జై భీం జై సంవిధాన్'లో భాగంగా జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించగా, సారంగాపూర్, బీర్‌పూర్, జగిత్యాల, ధర్మపురి మండలాల కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మొదట ఇందిరనగర్ కాలనీలోని స్థానిక నేతలతో కలిసి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, బీర్‌పూర్ తెలంగాణ తల్లి విగ్రహం నుంచి గ్రామంలో పాదయాత్రగా శాంతి స్థాపం వరకు పాదయాత్ర నిర్వహించారు. సారంగాపూర్, బీర్‌పూర్, ధర్మపురి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండ్ర రాంచందర్ రెడ్డి, చెరుపూరి సుభాస్, దినేశ్, బీర్‌పూర్ మాజీ ఎంపీపీ మసర్తి రమేశ్, మాజీ జడ్పీటీసీ ముక్క శంకర్, టీపీసీసీ కార్యదర్శి బండ శంకర్, విండో చైర్మెన్ నవీన్ రావు, నాయకులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో సెమిస్టర్ పరీక్షల నిర్వహణకు నిరాకరణ

జగిత్యాల, ఏప్రిల్ 21 : శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో త్వరలో విద్యార్థులకు జరుగనున్న సెమిస్టర్ పరీక్షలకు సహకరించేది లేదని ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో యాజమాన్య సంఘం తేల్చి చెప్పింది. ఈ మేరకు సోమవారం కరీంనగర్‌లో యూనివర్సిటీ ఉన్నతాధికారులకు యాజమాన్య సంఘం సభ్యులు వినతి పత్రాన్ని అందజేశారు. పరీక్షల నియంత్రణ అధికారికి మూడేళ్లుగా విడుదల చేయాల్సిన ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు విడుదలపై స్పష్టత ఇవ్వాలని, లేదంటే పరీక్షలు నిర్వహించబోమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రవీందర్ రెడ్డి, అపూర్వ వేణు, ఇంద్రసేనారెడ్డి, రవీందర్, శశాంక్, శ్రీనివాస్, రాజేందర్, కొలనూరు శేఖర్ రెడ్డి, జగన్ గౌడ్, ఎన్టీఆర్ భూమేశ్ పాల్గొన్నారు.

## కృత్రిమ మేధతో విద్యార్థులకు బోధన ప్రారంభం

కథలాపూర్, ఏప్రిల్ 21 : మండలంలోని బొమ్మెన గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు కృత్రిమ మేద (ఏఈ)తో బోధనను సోమవారం ప్రారంభించారు. జిల్లాలో ప్రయోగాత్మకంగా ఐదు పాఠశాలలను ఎంపిక చేయగా, అందులో బొమ్మెన పాఠశాల ఉండడం విశేషం. ఉపాధ్యాయులకు కృత్రిమ బోధన విధానంపై శిక్షణ ఇచ్చారు. విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు కృత్రిమ మేధ ఉపయోగపడుతుందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం అంబటి రవి, ఉపాధ్యాయులు సాయిరెడ్డి, రమేశ్, శివకృష్ణ, ప్రశాంత్ పాల్గొన్నారు.

## ఏడుమోటలపల్లిలో ఉచిత పశువైద్య శిబిరం

పెగడపల్లి, ఏప్రిల్ 21: మండలంలోని ఏడుమోటలపల్లిలో సోమవారం మండల పశువైద్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన 46 పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు మండల పశువైద్యాధికారి హేమలత వివరించారు. పశువైద్య సిబ్బంది మతిన్, శంకరయ్య, నర్సయ్య, రైతులు ఉన్నారు.

## పోటీ పరీక్షలు విద్యార్థుల ప్రతిభకు గీటురాయి

జగిత్యాల, ఏప్రిల్ 21 : పోటీ పరీక్షలు విద్యార్థుల ప్రతిభకు గీటురాయి అని జిల్లా విద్యాధికారి రాము అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభా నైపుణ్యాలను వెలికితీయాలనే ఉద్దేశంతో రాష్ట్రీయ ఆవిష్కార్ అభియాన్‌లో భాగంగా జగిత్యాల సమగ్రశిక్ష, విద్యాశాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలో ప్రాథమిక పాఠశాలల 3, 4, 5వ తరగతులకు, ఉన్నత పాఠశాలల 8, 9వ తరగతి విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడారు. ఈ నెల 19న ప్రతి మండలంలో మండల స్థాయి క్విజ్ పోటీల్లో గెలుపొంది, జిల్లా స్థాయి క్విజ్ పోటీల్లో పాల్గొని ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విజేతలకు బహుమతులు అందజేశారు. జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## దాత సహకారంతో పాఠశాలలో కంప్యూటర్ గది ఏర్పాటు

కథలాపూర్, ఏప్రిల్ 21 : కథలాపూర్ జడ్పీ హైస్కూల్‌లో కంప్యూటర్ గదిని పూర్వ విద్యార్థి గుండేటి రాజేంద్రప్రసాద్-మమత దంపతుల ఆర్థిక సహకారంతో ఆధునీకరించారు. ఈ మేరకు సోమవారం దాత తల్లి గంగుబాయి చేతుల మీదుగా కంప్యూటర్ గదిని ప్రారంభించారు. తాను చదువుకున్న పాఠశాలలోని విద్యార్థులకు కంప్యూటర్ విద్య అందాలన్న ఉద్దేశంతో గది ఆధునీకరించేందుకు సాయం అందించినట్లు రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. దాత సహకారం మరవలేనిదని ఉపాధ్యాయులు తెలిపారు. హెచ్‌ఎం మారంపెల్లి అర్జున్, ఉపాధ్యాయులు వెంకటేశం, శశిధర్, దరందీప్, ఏడుకొండలు పాల్గొన్నారు.

## పాఠశాలలో ఏక్‌భారత్, శ్రేష్ట్ భారత్

ధర్మపురి,ఏప్రిల్ 21: మండలంలోని రాజారం ప్రాథమిక పాఠశాల ఆవరణలో సోమవారం ఏక్‌భారత్, శ్రేష్ట్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా తెలంగాణ , హర్యానా రాష్ట్రాల అధికారిక చిహ్నాలు, వేషధారణ, ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు, గవర్నర్లు మొదలైన వారి వివరాలను చార్టులు, ఫ్లకార్డుల రూపంలో ప్రదర్శించి, విద్యార్థులకు వివరించారు. ఇలాంటి కార్యక్రమ నిర్వహణతో విద్యార్థుల్లో పాఠశాలపై ఆసక్తి పెంపొందుతుందన్నారు. అనంతరం బడిబాట కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీకాంత్, ఉపాధ్యాయులు సతీశ్, శ్వేతారాణి, కృష్ణ తదితరులు ఉన్నారు.

## జోగన్‌పల్లిలో గ్రామసభ

కోరుట్ల రూరల్, ఏప్రిల్ 21 : మండలంలోని జోగన్‌పల్లి గ్రామంలో గ్రామసభ సోమవారం నిర్వహించారు. ఈ మేరకు గ్రామ సభలో కార్యదర్శి హకీం మాట్లాడుతూ, వందశాతం పన్నులు చెల్లించిన గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపి గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. కాగా, గ్రామంలో పారిశుధ్య నిర్వహణకు ఇద్దరు మహిళా సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంగన్‌వాడీ భవన నిర్మాణానికి ప్రభుత్వ పాఠశాలలో స్థలాన్ని గుర్తించి, ప్రతిపాధనలు పంపినట్లు వివరించారు. శ్రీ రాజరాజేశ్వర కమ్యూటీ హాల్ నిర్వహణకు ఎంపీ లాండ్స్ నిధులు రూ. 3 లక్షలు మంజూరుకాగా, నిర్మాణ పనులు చేసేందుకు తీర్మానం చేశారు.

## పొలానికి నీరు పెట్టేందుకు వెళ్లి..

- విద్యుత్ షాక్‌తో రైతు మృతి
- గోపులాపూర్‌లో విషాదం



మల్లేశం(ఫైల్)

ధర్మపురి, ఏప్రిల్ 21 : పొలానికి నీళ్లు పెట్టేందుకు వెళ్లిన ఓ రైతు సోమవారం ఉదయం విద్యుదాఘాతంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. పోలీసుల వివరాల ప్రకారం.. బుగ్గారం మండలం గోపులాపూర్‌కు చెందిన రైతు గోవిందుల మల్లేశం (58) సోమవారం ఉదయం తన వ్యవసాయ పొలానికి సాగు నీరు పెట్టేందుకు వెళ్లాడు. అయితే, అక్కడ మోటర్ స్విచ్చ్‌బోర్డులో ఆన్ చేస్తుండగా.. షాక్ తగిలింది. దీంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కాసేపటి తర్వాత చుట్టపక్కల ఉన్న రైతులు అక్కడికి వచ్చి చూసే సరికి చనిపోయి ఉన్నాడు. మల్లేశం భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ శ్రీధర్‌రెడ్డి తెలిపారు.

## చట్టాలపై అవగాహన ఉండాలి

వెల్గటూర్, ఏప్రిల్ 21 : మహిళలు తమకున్న హక్కులపై అవగాహన ఉండాలని జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్టు సుచరిత సూచించారు. ఎండపల్లి మండలంలోని మారేడుపల్లిలో పంచాయతీ కార్యదర్శి ఎండీ హఫీజ్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ మహిళలకు పని ప్రదేశంలో అవగాహన కల్పించారు. బాలికల విద్యా, రక్షణ, లింగ నిర్ధారణను నివారించేందుకు బేటీ భచావో- బేటీ పడావో పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తున్న తీరునూ వివరించారు. ఈ కార్యక్రమంలో పిల్డ్ అసిస్టేంబ్ సురేశ్, కారోబార్ లక్ష్మీనారాయణ ఉన్నారు.

## సౌదీలో కొత్తపేట వాసి మృతి

వెల్గటూర్, ఏప్రిల్ 21 : మండలంలోని కొత్తపేటకు చెందిన బూట్ల రాజేందర్(35) సౌదీ అరేబియాలో రోడ్డు ప్రమాదంలో గత శుక్రవారం మృతి చెందాడు. నిరుపేద కుటుంబానికి చెందిన రాజేందర్ అప్పులు తీర్చుకోవడం కోసం ఉపాధి కోసం ఏడాది క్రితం గల్ఫ్‌కు వెల్లాడు. మృతుడు రోజు వారి పనులు ముగించుకుని కూరగాయాలు కొనుక్కోవడానికి బయటకు వెళ్లగా ప్రమాదవశాత్తు కార్ ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కాగా, మృతుడికి భార్య రజిత, ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. భార్య రజిత తన భర్త మృతదేహాన్ని త్వరగా తీసుకురావచ్చి, ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## కొండగట్టు దిగువన మహిళ మృతి

మల్యాల,ఏప్రిల్ 21 : ముత్యంపేట పంచాయతీ సిబ్బంది కొండగట్టు దిగువన గల జలబుగ్గ సమీపంలో శానిటేషన్ పనులు చేస్తుండగా, ఓ మహిళ మృత దేహం కనిపించింది. దీంతో వారు సిబ్బంది తెలుపగా, మల్యాల పోలీసులకు సమాచారమివ్వగా, వారు సంఘటనాస్థలాన్ని పరిశీలించారు. కారోబార్ రాజేశ్వర్‌రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

## పసుపు @ రూ.15,555

మెట్‌పల్లి, ఏప్రిల్ 21: మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్‌లో సోమవారం పసుపునకు పలికిన ధరలు ఇలా ఉన్నాయి. పసుపు కాడి (కొమ్ము) రకానికి క్వింటాల్‌కు గరిష్టంగా రూ.15,555, కనిష్టంగా రూ.9,111, గోళ (మండ)రకానికి గరిష్టంగా రూ. 13,618, కనిష్టంగా 8,111, చూర రకానికి గరిష్టంగా రూ.11,111, కనిష్టంగా 8,008 ధర పలికింది. కాగా, కాడి, గోళ రకాలకు పలికిన ధర ఈ సీజన్‌లో ఇప్పటి వరకు పలికిన ధరల్లో ఇదే మొదటి సారి కావడం విశేషం. ఈ రోజు 428 క్వింటాళ్ల పసుపు కొనుగోలు చేయగా ఇప్పటి వరకు 48087 క్వింటాళ్ల పసుపు కొనుగోలు జరిగినట్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి తెలిపారు.

## ప్రైవేట్ రంగంలో ఉపాధి అవకాశాలు

జగిత్యాల రూరల్, ఏప్రిల్ 21: జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 24న జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో ఉదయం 10 నుంచి 2 గంటల వరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి సత్తమ్మ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రీమియం హెల్త్‌కేర్ సర్వీసెస్ సంస్థలో నర్సింగ్, కేర్ టేకర్ కాళీల కోసం ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏఎన్‌ఎం, జీఎన్‌ఎం, బీఎస్సీ నర్సింగ్, 10వ తరగతి నుంచి డిగ్రీ వరకు చదివిన వారు అర్హులని పేర్కొన్నారు. ఇంగ్లిష్ పరిజ్ఞానం ఉన్నవారికి ప్రధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు.

## ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ

కోరుట్ల రూరల్, ఏప్రిల్ 21 : రోజు రోజుకు ఎండ తీవ్రత పెరుగుతుండడంతో మండలంలోని జోగన్‌పల్లిలోని వరి కొనుగోలు కేంద్రంలో కూలీ పనులు చేస్తున్న వారికి వోఆర్ఎస్ ప్యాకెట్లను వైద్య సిబ్బంది ఏఎన్ఎం రాజేశ్వరీ సోమవారం పంపిణీ చేశారు. ఈ మేరకు కొనుగోలు కేంద్రాల్లో ఎండ తీవ్రత దృష్ట్యా కూలీలు పందిర్లను వేసుకోవాలని, తాగునీటిని అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.

## క్రీడా సామగ్రి అందజేత

మల్లాపూర్, ఏప్రిల్ 21: మండల కేంద్రంలోని స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలోని వాలీబాల్ క్రీడాకారులకు గ్రామానికి చెందిన గడ్డం సోమరెడ్డి తన వంతుగా వాలీబాల్ కిట్లు, దుస్తులను సోమవారం క్రీడకారులకు ఉపాధ్యాయుల చేతుల మీదుగా అందజేశారు. హెచ్‌ఎం చంద్రమోహన్‌రెడ్డి, ఉపాధ్యాయులు భాస్కర్, సురేశ్ పాల్గొన్నారు.